# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం 03 డిసెంబర్ 2024 , పేజీలు 06


## జీయర్ గురుకుల విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**కడెం,డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్ :**




నిర్మల్ జిల్లా కడెం మండలంలోని అల్లంపల్లి గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి స్థాపించిన జీయర్ గురుకులం విద్యార్థులు గుజరాత్ రాష్ట్రం లోని నడియాడ్ నేషనల్ లెవెల్ ఆర్చరీలో సిల్వర్ మెడల్ మరియు రాష్ట్ర స్థాయి యోగ కాంపిటీషన్‌లో పథకాలు సాధించడం జరిగింది. సోమవారం పతకాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టర్ కార్యాలయంలో అభినందించి,భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాదించి, మంచి ఫలితాలు రాబట్టాలని అన్నారు. ఇందులో పలువురు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, 02డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు సమన్వయంతో కృషి చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి ఆర్జీదారులు నుండి దరఖాస్తులు స్వీకరించారు. మిగితా...2లో



## పజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి - నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

2 లో



## ఎయిడ్స్ వ్యాధిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**







**నిర్మల్ డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో హెచ్ఐవి, ఏయిడ్స్ పై అవగాహన పెంపొందించేందుకు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.డిసెంబర్ 01, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించిన ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల సహాయర్థమై జిల్లాలో నాలుగు ఎయిడ్స్ నిర్ధారణ, కౌన్సిలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల కోసం ఉచిత మందులతో పాటు ఆసరా పెన్షన్ అందించి ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి అధికంగా ప్రబలే అవకాశం ఉన్న ప్రత్యేక వర్గాలను గుర్తించి ఎప్పటికప్పుడు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, బాధితులకు సత్వర చికిత్స అందించాలని తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించేందుకు అవసరమైన మెడికల్ సదుపాయాలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హెచ్ఐవీ వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు.అందరూ ఈ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని సమాజాన్ని ఆరోగ్యవంతంగా మార్చడంలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ర్యాలీ సందర్భంగా కళాకారులు డప్పు పాటలతో ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, తహసీల్దార్లు రాజు, సంతోష్,ఆశా కార్యకర్తలు,కళాకారులు,విద్యార్థులు, వైద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి

- ❖ ప్రజా పిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించాలి
- ❖ పిర్యాదుల పరిష్కారానికి చర్యలు సత్వరమే చేపట్టాలి
- ❖ జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు, 02డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

ప్రజా ఫిర్యాదుల విభాగంలో ప్రజలు అందజేసిన సమస్యను పరిష్కరించాలని, ప్రజలు ఇచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వారికి న్యాయం చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత అధికారులకు అందిన తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో పాటు సంక్షేమ పథకాల కోసం ప్రజలు సమర్పించిన దరఖాస్తులను ఆయన అదనపు కలెక్టర్ శ్యామల దేవితో కలిసి స్వీకరించారు.ప్రజలు అనేక సమస్యల పై దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. వాటిపై పదేపదే అధికారులను కలుస్తూ దరఖాస్తులు సమర్పిస్తున్నారని



తెలియజేశారు. ఇలాంటి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఒకటికి రెండు సార్లు దరఖాస్తు సమర్పించిన లబ్దిదారుల మరలా తిరిగి అదే సమస్య పై ధరఖాస్తులు సమర్పించ కుండా ఉండేలా అధికారులు వాటి పరిష్కారాన్ని చేపట్టాలని అన్నారు.ఈ కార్య క్రమంలో ఆర్డీఓ.వినోద్ కుమార్,ఇతర విభాగాల అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో తిర్యాణి మండలం

◆ మండలంలో కనీస వసతులు కరువు ◆ రోడ్డు సౌకర్యం లేక ప్రజల పాట్లు ◆ నిధులు విడుదల అవుతున్న వినియోగంలో అలసత్వం ◆ మండలంలో తప్పని ఇబ్బందులు ◆ భూమి లేక ఆగిపోయిన సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం



అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న ఏజెన్సీ మండలాన్ని అభివృద్ధి చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. తిర్యాణి మండలం అభివృద్ధి కోసం సింగరేణి సంస్థ నుంచి డీఎంఎఫ్ (డిస్ట్రిక్ మినరల్ ఫండ్)తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు మంజూరవుతు న్నాయి. కానీ క్షేత్రస్థాయిలో సక్రమంగా నిధులను వినియోగించకపోవడంతో మండలంలో కనీస వసతులు కరువయ్యాయి.దీంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. మండలంలో 29 గ్రామపం చాయతీలు ఉండగా 134 అనుబంధ గ్రామా లున్నాయి. ఇందులో 25 వేలకు పైగా జనాభా నివాసిస్తుండగా, 90శాతానికి పైగా ఆదివాసీలే ఉన్నారు. 2లో

సూర్య
మంగళవారం 03 డిసెంబర్ 2024

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


**మొదటి పేజీ తరువాయి...**

స్టూడియో 18 న్యూస్ ఛానల్ జిల్లా రిపోర్టర్ జె. రాజశేఖర్ తన దరఖాస్తులో జిల్లాలోని బెల్లంపల్లి పరిధిలో గల కాసిపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల సమీపంలో గ్యాస్ గోదాము ఉన్నందున ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోక ముందే ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి కళాశాలను మరొక ప్రాంతానికి తరలించాలని, విద్యార్థులను ప్రమాదాల బారి నుండి కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సీలం మల్లమ్మ తాము కూలి పని చేసుకుంటూ జీవించే నిరుపేదలమని, తమకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి డి. శ్రీకాంత్ తన దరఖాస్తులో జిల్లాలోని విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్ మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయాలని, వసతి గృహ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ కళాశాలలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. చెన్నూర్ మున్సిపాలిటీకి చెందిన మెప్మా రిసోర్స్ పర్సన్స్ తమకు రావలసిన గౌరవ వేతనం 7 నెలలుగా అందడం లేదని, వేతనంతో పాటు డ్రెస్ కోడ్ ఇప్పించాలని, సమావేశ గది, కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలానికి చెందిన తరాల కాంతయ్య తన తండ్రి పేరిట గల భూమిని పార్టిషన్ చేయాలని జారీ చేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన ఇర్సుల భీమయ్య తనకు భీమిని మండలం భీమిని శివారులో గల భూమికి సంబంధించి బ్లాక్ ఎత్తివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎం.డి. నయీమ్ మందమర్రి పట్టణంలోని ఊరు మందమర్రి చెరువులో నిర్మించిన అక్రమ కట్టడాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు తమ దరఖాస్తులో జి.ఓ.81 ప్రకారం 61 సంవత్సరాల వయసు పైబడిన వి.ఆర్.ఎ.ల వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. కన్నెపల్లి మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన మడుగుల కుమార్ తాను గ్రామ శివారులో గల భూమికి సంబంధించి రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకున్నానని, ఇట్టి భూమి రిజిస్ట్రేషన్ కానందున స్లాట్ రద్దు చేశానని, సంబంధిత సొమ్ము ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతల మానేపల్లి మండలం బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన బొర్కుట జగ్గయ్య తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్- టి మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన బందారి పీతాంబర్ తన తల్లి పేరిట ఉన్న పట్టా భూమిని ఆన్ లైన్ లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం రొంపల్లి గ్రామానికి చెందిన కోలం గిరిజనులు తమకు ఇండ్ల నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం రాజూరా గ్రామానికి చెందిన చిలం బుచ్చయ్య తనకు రైతు రుణమాఫీ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన దావునే మనీషా తనకు ఉన్నత చదువుల కొరకు ల్యాప్ టాప్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం నాయకపు గూడ గ్రామానికి చెందిన మెంద్రపు లక్ష్మి తన భర్త పేరిట ఏదులపాడ్ గ్రామ శివారులో గల పట్టా భూమిని ఇతరులు అక్రమంగా తమ పేరిట మార్చుకున్నారని, ఇట్టి పట్టాను రద్దు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం జన్నుగూడ గ్రామానికి చెందిన ఆత్రం అనసూయబాయి తనకు ఆసరా పెన్షన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం రణవల్లి గ్రామానికి చెందిన గోరె లావణ్య తాను 10వ తరగతి చదువుతున్నానని, చెవిటి, మూగ వైకల్యం కలిగి ఉన్నానని, తన సదరం ధ్రువపత్రాన్ని పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.



## 4 సి.ఎం. కప్ పోటీలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలి

### - జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు

**మంచిర్యాల,డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్ :**

సి.ఎం. కప్ పోటీలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన




సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించనున్న సి.ఎం. కప్ పోటీలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఒలంపిక్ కార్యదర్శి పి.రఘునాథ్ రెడ్డి తో కలిసి వివిధ శాఖల అధికారులు, వివిధ క్రీడాంశాల ప్రతినిధులు, పి.ఈ.టి./పి.డి.లు, సీనియర్ క్రీడాకారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సి.ఎం. కప్-2024లో భాగంగా ఈ నెల 7, 8 తేదీలలో గ్రామ స్థాయి, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయి, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా స్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో అత్యుత్తమ స్థాయి ప్రతిభ కనబరిచిన వారిని డిసెంబర్ 27, 2024 నుండి జనవరి 2, 2025 వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ క్రీడా అంశాలకు సంబంధించి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలు, వెనుకబడిన తరగతులు, గిరిజన, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలు, ఎం.జె.పి., మోడల్, కస్తూరిబా గాంధీ విద్యాలయాల పిల్లలలో ఆసక్తి గల వారు పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు తాము పాల్గొనదలచిన క్రీడా అంశం వివరాలను cmcup2024,telangana.gov.in పోర్టల్లో నమోదు చేసుకోవాలని, ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివిధ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ వైస్ ప్రెసిడెంట్ కె. రమేష్, కబడ్డీ కార్యదర్శి రాంచందర్, ఎస్.జి.ఎఫ్. కార్యదర్శులు, పి.డి.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో తిర్యాణి మండలం



### కానరాని రోడ్లు.....

మండల కేంద్రం నుంచి దాదాపు 50 శాతం గ్రామా లకు వెళ్లేందుకు కనీస రోడ్డు సౌకర్యం లేదు. దీంతో వర్షాకాలం వచ్చిందంటే గుండాల, మంగి, కొటగాం, గీసిగూడ, గోపెర, కొటగాం, భీంరెల్ల,బుగ్గరామన్న గూడెం, తాటిగూడ గ్రామాల ప్రజలకు కాలినడకనే శరణ్యమవుతుంది. చాలా గ్రామాలకు మధ్యలో ఉండే వాగుల వద్ద వంతెనలు నిర్మించకపోవడంతో వాగులు ఉప్పొంగిన సమ యంలో బహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపో తున్నాయి. మండలంలోని జలపాతాలను చూసేం దుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు కరీంనగర్,వరంగల్,హైదరాబాద్తో పాటు మహారాష్ట్ర నుంచి సైతం అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుం టారు. కానీ పర్యాటకుల కోసం ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.


## సులభ్ కాంప్లెక్స్ లేక తిప్పలు..

మండల కేంద్రానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు మండల కేంద్రంలో బస్సుల కోసం వేచిచూసే ప్రయాణికులు సైతం సులభ్ కాంప్లెక్సు లేక ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయం లో వేరే మార్గం లేక చెట్లు, వాగులు, వంకలు, రోడ్ల పక్కన కానిస్తుండటంతో తీవ్రంగా దుర్గంధం వ్యాపిస్తోంది. కాగా మండల కేంద్రంలో ప్రతీ వారం నిర్వహించే వారసంతతో సమస్య మరింత తీవ్రమవుతోంది. మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక పోవడంతో కూరగాయలు అమ్ముకోవడానికి వచ్చిన వ్యాపారస్తులతో పాటు కూరగాయలు కొనుగోలు చేసే మహిళలు పడే అవస్థలు వర్ణ నాతీతంగా ఉన్నాయి. శుక్రవారం నిర్వహించే వారసంత గ్రామపం చాయతీ ఆధ్వర్యంలో కాకుండా ప్రైవేట్ స్థలంలో నిర్వహిస్తుండటంతో సంతకు వచ్చే వ్యాపారస్తు లకు కనీస సౌకర్యాలు లేక వర్షాకాలం, ఎండా కాలం ఇబ్బందులు పడుతున్నారు. మండల కేం ద్రంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం దాదాపు ఏడాదిన్నర క్రితం ప్రభుత్వం నిధులు కేటాయించ గా భూమిపూజ సైతం నిర్వహించారు. కానీ నేటికీ పనులు ప్రారంభించలేదు. ఈ మధ్యకాలంలో స్వచ్ఛభారత్ మిషన్ కింద 3 లక్షల రూపాయలు మరుగుదొడ్ల నిర్మాణం కోసం మంజూరు కాగా స్థలం లేక ఇప్పటికీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించలేదని ఎంపీడీవో వేముల మల్లేష్ తెలిపారు.

## పర్యాటకంగా అభివృద్ధ చేయాలి

### - తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వేడ్మ భగవంతురావు

పర్యాటకులను ఆకట్టు కునే ఎన్నో ప్రకృతి అందాలకు నిలయ మైన మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలి. తద్వా రా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరు గుపడుతాయి. మండల కేంద్రం నుంచి అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిం చాలి. డీఎంఎఫ్టీ నిధులను ప్రజల అవ సరాలకు అనుగుణంగా ఖర్చు చేయాలి.



నేటి దినపత్రిక
సూర్య
మంగళవారం 03 డిసెంబర్ 2024



## రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలి

### ....జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి నుండి జిల్లా కేంద్రం నిన్న ఆసిఫాబాద్ పట్టణానికి వచ్చే దారి లో తరచూ ప్రమాదాలు



జరుగుతుండడంతో సోమవారం కలెక్టర్ నేషనల్ హైవే మేనేజర్ రంజన్ కుమార్, ఆర్డిఓ లోకేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ రోడ్డు నుండి పట్టణానికి వచ్చే దారి గుండా మూలమలుపు ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నయని తెలిపారు. మూలమలుపు వద్ద ఉన్న ఎత్తైన ప్రాంతాన్ని చదును చేసి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. భారత్ పెట్రోల్ పంపు సమీపంలో ఉన్న యూటర్న్ ను మూసి వేయించాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. సాయిబాబా ఆలయ సమీపం నుండి నేషనల్ హైవే వరకు అప్రోచ్ రోడ్డు పై బీటీ వేయాలని సూచించారు. రోడ్డు వెడల్పు లో సమాధులు కోల్పోవుతుండడంతో వారి పేరున మొక్కలు నాటాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, పంచాయతీరాజ్ ఈ ఈ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ షార్ట్యూట్‌తో మంటలు చెలరేగి దహణమైన బట్టల దుకాణం

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలో షార్ట్ షార్ట్యూట్ తో మంటలు చెలరేగి కేసరి బట్టల దుకాణంలో మంటలు చెల రేగాయి. పోలీసులు



తెలిపిన వివరాల ప్రకారం జీపు అడ్డ, ఖానాపూర్ టౌన్ వద్ద గల పాత ధామ్ రాజ్ పల్లి కు చెందిన సూతరి రాజేందర్ యొక్క కేసరి ఫ్యాషన్స్ నందు ఆదివారం సమయం సుమారు 08.00 గంటల సమయంలో షాపును తాళం వేసి వెళ్లిపోగా, అదే రోజు సమయం సుమారు రాత్రి సుమారు 09.50 గంటల సమయంలో షార్ట్ షార్ట్యూట్ తో మంటలు చెలరేగి షాపునందు మంటలు అంటుకోగా, పక్క షాపు వారు చూసి ఫిర్యాదికి సమాచారం ఇచ్చి అదే విధంగా ఫైర్ డిపార్ట్మెంట్ వారికి, ఎలెక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి సమాచారం ఇవ్వగా వారు వెంటనే వచ్చి కరెంట్ కనెక్షన్ తీసి ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలు ఆర్పినారు అని అన్నారు . అయితే ఫిర్యాది షాపులో కరెంట్ ద్వారా షార్ట్ షార్ట్యూట్ అయ్యి, నిప్పు అంటుకొని ఇట్టి ప్రమాదం జరుగగా, దుస్తులు, పర్నిచర్ మరియు ఇతర సామగ్రి పూర్తిగా కాలిపోయినవి అని అన్నారు. వీటి విలువ సుమారు. 10,00,000/- (అక్షరాల పది లక్షల రూయపాయాలు) వరకు నష్టం ఉంటుంది అని, ఇట్టి విషయమై ఫిర్యాది సూతరి రాజేందర్ ఇచ్చిన ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై గైక్వాడ్ రాహుల్ తెలిపినారు.



## సిఎం పర్యటన సందర్బంగా కమిషనరేట్ పోలీస్ అధికారులతో సీపీ సమీక్షా సమావేశం

### - పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్

**మంచిర్యాల బ్యూరో,02డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

పెద్దపల్లిలో ఈ నెల4న ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా,కార్యక్రమం సజావుగా జరిగేలా




అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సీపీ పేర్కొన్నారు.సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో రామగుండం పోలీస్ కమీషనర్ అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి డీసీపీ, ఏసీపీ లు, సీఐ లు ఎస్ఐ లతో బందోబస్తు ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలు, విఐపిలు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు, సభకు వచ్చే ప్రజల రాకపోకల సౌకర్యం, ట్రాఫిక్ మార్గ దర్శకాల పై, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తింపు అనుగుణంగా ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయం, అత్యవసర పరిస్థితిలలో అంబులెన్స్,ఫైర్ సర్వీస్ గురించి, బందోబస్తు విధులకు సంబందించిన డ్యూటీ చార్ట్ స్పష్టంగా కేటాయింపు, స్పెషల్ టీమ్‌ల ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షా సమావేశంలో అధికారులతో చర్చించి సలహాలు, సూచనలు,ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి డిసిపి చేతన మంచిర్యాల డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,సిసిఎస్ ఏసీపీ వెంకటస్వామి,టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సీఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## నూతన కానిస్టేబుళ్లు విధులను సక్రమంగా నిర్వహించాలి

### - అడిషనల్ ఎస్పీ సూర్యనారాయణ

**ముధోల్,02డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

నూతన కానిస్టేబుళ్లుగా విధులను సక్ర మంగా నిర్వహించాలని నిర్మల్ అడిషనల్ ఎస్పి నారాయణ అన్నారు. సోమవా రం మండల కేంద్రమైన ముధోల్ లోని సర్కిల్ పోలీస్ కార్యాలయంలో నూత నంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. క్రమశిక్షణకు



మారుపేరైన పోలీ సు శాఖలో పూర్తి నిబద్ధతతో, అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావా లన్నారు. పోలీస్ శాఖ అనుసరిస్తున్న సాంకేతక పరిజ్ఞానం అందిపుచ్చుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్ లోకేశ్వరం, తానూర్ ఎస్సైలు అశోక్, రమేష్ తో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి.. మాజీ జెడ్పిటిసి

**తలమడుగు డిసెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్:**

క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని పల్సి కె గ్రామంలో సోమవారం విఠల్ రుకుంబాయ్ దేవస్థానం 5వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆ గ్రామంలో కబడ్డీ పోటీలను



నిర్వహించడం జరిగింది ఆ పోటీలను మాజీ జడ్పిటిసి గోక గణేశ్ రెడ్డి, మాజీ ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్‌లు ప్రారంభించారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ టాస్ ను వేసి మొదటి రైడ్ మాజీ జడ్పిటిసి చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం మనందరి బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాయల్ జ్ఞానేశ్వర్ నాయకులు వెంకన్న యాదవ్ జ్ఞానేశ్వర్ పటేల్ రాము లక్ష్మణ్ నారాయణ గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాని మండలంలో ప్రజా పాలన విజయోత్సవాలపై కళ జాత బృందంచే ప్రదర్శన

**తిర్యాణి, డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవలు కార్యక్రమంలో తిర్యాని మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సంస్కృత సారధి కళాబృందం వారి ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ



ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కడుస్తున్న సందర్భంగా విజయోత్సవాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలంతా పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిర్యాని ఎమ్మార్వో పల్లెర్ల సూర్య ప్రకాష్, ఎంపీడీవో వేముల మల్లేష్, ఎస్సై తీగల మాధవ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, కొంపర్తి సురేంద్రర్ శ్రావణ్, మోహన్ నాయక్ పురుషోత్తం, గోడిసెల బాపు, సోమశేఖర్, గోల్లపల్లి శీరష, బోమ్మగోని వెన్నల, గుండ శీరిష తదితరులు పాల్గొన్నారు.

## పత్తి నిల్వ చేయడంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

**పెంబి, డిసెంబర్ 2,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలో అధిక శాతం రైతులు పత్తి పంటలు సాగు చేస్తున్నందున ఏరిన పత్తిని నిల్వ చేయడంలో రైతులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ అన్నారు. సోమవారం కోరకంటి తండాలో రైతు జాదవ్ ఇందల్ తన ఇంటిలో నిలువ చేసుకున్న సుమారు 40 క్వింటాళ్ల పత్తిలో ప్రమాదవశాత్తు పత్తికి నిప్పు అంటుకోవడం వల్ల దాదాపుగా ఏడు



క్వింటాళ్ల పత్తి దగ్ధమైపోగా సంఘటనా స్థలాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. సంఘటన జరిగిన తీరును రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పత్తి పంట మంటలను త్వరితగతిన వ్యాపింప చేస్తుందని, రైతు సోదరులు పత్తి ఏరిన తర్వాత దానిని నిల్వ చేయడంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. పత్తి నిల్వచేసిన గదులలో వంట చేయడం గానీ, పెట్రోలు, గ్యాస్ సిలిండర్లు వంటి మంటలు అంటుకునే వస్తువులను ఎట్టి పరిస్థితులలో నిల్వ చేయకూడదని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. కార్యక్రమంలో కోరకంటి తండా రైతులు అనిల్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్



సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అధికారులంతా శాఖల వారీగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల 6న రాష్ట్ర విద్యా కమిషన్ జిల్లాలో పర్యటించనుంది తెలిపారు. సీఎం కప్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

**సోన్, డిసెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని ఎంఈఓ పరమేశ్వర అన్నారు. ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "పునరుత్పాదక శక్తి వనరులు" అనే అంశంపై క్విజ్ పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా పాఠశాలల 8,9,10 వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ హాజరై, మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాముఖ్యతను గుర్తించాలని,శక్తి వనరులను కాపాడుకోవాలని అన్నారు. రాబోవు తరాలవారికి ప్రత్యామ్నాయ ఇంధన వనరులను సమీకరించడంలో తమ వంతు పాత్ర పోషించాలని ఆయన సూచించారు.ఈ క్విజ్ పోటీలో సోన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కే. రిషిత(10వ),మధాహ ధనిష్(9వ), జి.మహిమాన్విత(8వ)లు ప్రథమ బహుమతిని అందుకున్నారు.రెండవ స్థానంలో సిద్దులకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు కే.ఆరాధన, ఉపాధ్యాయులు అశోక్ కుమార్,మధుసూదన్ దేశ్ పాండే,భీమేశ్వర్,రమాదేవి,సంజయ్, ముత్తన్న ,భూమారెడ్డి,వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




### గిరిజనుల సమస్యల

## పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

**ఉట్నూర్ ,డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్**

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు.గాదిగూడ మండలం గ్రామానికి చెందిన గ్రామస్థులు తమ గ్రామానికి అంగన్వాడీ సెంటర్, సిసి రోడ్డు మంజూరు చేయించామని, బేలా మండలం



బోరిగాం గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కలిపించాలని,నార్నూర్ మండలం తడిహత్నూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం తనకి ఫోటోగ్రఫీ ఉద్యోగం కల్పించామని ,ఇంద్రవెల్లి మండలం ఇంద్రవెల్లి గ్రామానికి చెందిన బాలు తనకు బోర్ వెల్ మంజూరు చేయించామని కోరారు.పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబందించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్థులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ జనరల్ వసంతరావు,, ఏపీవో పి వి టి జి మెస్రం మనోహర్ ఐసిడిఎస్సి ఉమాదేవి, పి హెచ్ ఓ సందీప్ కుమార్,డిపిఓ ప్రవీణ్,మేనేజర్ లింగు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

### ప్రభుత్వ పాఠశాలల్లో

## నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**ఉట్నూర్, డిసెంబర్ 02 ,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ఉన్న ఉర్దూ పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడు లేకపోవడం శోచనీయమని ఉట్నూర్ మండల మాజీ జడ్పిటిసి సభ్యురాలు చారులత రాథోడ్ అన్నారు. సోమవారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను నాయకులతో కలిసి పరిశీలించిన చారులత మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠాలు విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలో పశువులను కట్టేసి ఉంచుతున్నారన్నారు. వెంటనే అక్కడ ఉపాధ్యాయుడిని నియమించాలని చారులతో రాథోడ్ డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులకు యునిఫార్మ్ లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు యూనిఫాం లు ఇచ్చి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. నాయకులు పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్ ను కలిసిన ఏజెన్సీ నిరుద్యోగ సభ్యులు

**ఉట్నూర్ ,డిసెంబర్ 02 ,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెల్లయ్య నాయక్ ను సోమవారం ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు కలిసి ఐటీడీఏ పరిధిలో స్పెషల్ ఏజెన్సీ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సంఘం నాయకుడు జాదవ్ సోమేశ్ మాట్లాడుతూ.. ఉట్నూర్ ఐటిడియే పరిధిలో వెంటనే ఏజెన్సీ అడ్వైజరీ కమిటీని సమావేశపరిచి ఐటీడీఏ పరిధిలో ఖలిగా ఉన్నా బ్యాక్లాగ్ పోస్టులు, ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చెయ్యాలని కోరగా వారు సణుకులంగా స్పందించినట్లు తేలిపారు. ఏజెన్సీ ఉద్యోగ సాధన సంఘం నాయకులు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా కొత్తపల్లి సత్యనారాయణ

**మందమర్రి, డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా మందమర్రికి పట్టణానికి చెందిన మీసేవ నిర్వాహకుడు కొత్తపల్లి సత్యనారాయణ మరోమారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని సున్నంబట్టి వాడ లయన్స్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ మీసేవ ఫెడరేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య



అతిథులుగా తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైర శంకర్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ మోహిద్ పాల్గొని, వారి ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో ప్రధాన కార్యదర్శిగా అంకం వాసు, ఉపాధ్యక్షులుగా జాడి



జనార్దన్, గుండ పవన్ కుమార్, బైరి సత్యనారాయణ, కొత్తవడ్ల ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా చిలుకమారి కేశవులు, మీడియా కన్వీనర్‌గా కొంపల్లి సతీష్ నియమితులయ్యారు. మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాల్లో కమిటీ అధ్యక్షులుగా మద్దే చేరాలు యాదవ్, బోడ సతీష్, మోరే సంపత్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ సేవలు, దరాకాస్తులు, చెల్లింపులు సహా 150 కి పైగా ప్రభుత్వ, 600కు పైగా ప్రైవేటు కార్యకలాపాల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు, పట్టణ ప్రజలకు మీసేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన రుసుముల మేరకు పారదర్శకంగా ప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మీసేవ సర్వసభ్యులు, స్థానిక నాయకులు కొత్త కమిటీకి అభినందనలు తెలిపి మద్దతు ప్రకటించారు.

### సింగరేణి ఆధ్వర్యంలో

## దివ్యాంగుల క్రీడోత్సవాలు

**మందమర్రి, డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్.**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో దివ్యాంగుల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి డివైపిఎం ఎండి ఆసిఫ్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, మనోవికాస్ పాఠశాల ఇంచార్జ్ టి సురేఖ లు పాల్గొని జెండా ఊపి మనోవికాస్ పాఠశాల విద్యార్థులకు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడల్లో చూపిస్తున్న ప్రతిభ స్ఫూర్తి అందరికీ ఆదర్శమని, వైకల్యం లక్ష్యసాధనకు అడ్డు కాదని ఆత్మస్థైర్యం పట్టుదలతో ముందుకు వెళ్లాలని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 3 వ తారీఖున బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోవికాస్ పాఠశాల సిబ్బంది, మైదానం ఇన్చార్జి నస్పూరి తిరుపతి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 03 డిసెంబర్ 2024

# ప్రాతినిధ్య సంఘం ఏఐటీయూసి ని విమర్శించడం తగదు

**- ఏఐటీయూసీ వేజ్ బోర్డు శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య**

**మందమర్రి,డిసెంబర్2,సూర్య మేజర్ న్యూస్**

ప్రాతినిధ్య సంఘం ఏఐటీయుసీని కొన్ని సంఘాలు పనిగట్టుకొని పదే పదే విమర్శిస్తున్నాయని, ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) వేజ్ బోర్డు శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య హితవు పలికారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కొత్తగూడెంలో జరిగిన స్ట్రక్చర్డ్ సమావేశంలో డైరెక్టర్ ఆధ్వర్యంలో కొన్ని సమస్యలపై అవగాహన కుదిరిందని, అందులో మైనింగ్ స్టాఫ్ సిబ్బంది అనారోగ్య రీత్యా మెడికల్ అన్ పిట్ అయితే గతంలో సూటబుల్ ఉద్యోగం ఇవ్వకుండా జనరల్ మజ్దూర్ గా ఇచ్చేవారని పది సంవత్సరాల నుండి వీరి సమస్యలపై అనేక ఉద్యమాలు చేసినప్పటికీ, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీబీజీకేస్ యూనియన్ గుర్తింపు సంఘం ఉన్న సమయంలో ఏనాడు కూడా పోరాటం చేయని సీఐటియు, హెచ్ఎంఎస్ యూనియన్లు, ఏఐటియుసిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కార్మికుల్లో మనుగడ కోల్పోయామనే అక్కసుతో ఈ సంఘాలు విమర్శలు చేస్తున్నారని, ఇప్పటికైనా ఇలాంటి చౌకబారు విమర్శలు మానుకొని కార్మికుల మన్ననలు పొందాలని సూచించారు. మైనింగ్ స్టాఫ్ కు సర్ఫేస్ లో సూటబుల్ ఉద్యోగం ఇవ్వడానికి అగ్రిమెంట్ చేసుకున్నామని, అదేవిధంగా జెఎంఈటి సోదరులు కొంతమంది డ్యూటీలు చేయలేక డిస్మిస్ అయినవారికి వన్ టైం మేజర్గా మళ్లీ అదే ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ట్రేడ్స్ మెన్ లకు డిసెంబర్ నెలలో జరిగే సీఅండ్ఎండి స్ట్రక్చర్డ్ సమావేశంలో వీరికి కూడా అనారోగ్య రిత్యా మెడికల్ అన్ ఫిట్ అయితే సూటబుల్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తామని అన్నారు. రానున్న సమావేశాల్లో పేర్క్ పై ఇన్కంటాక్స్, సొంత ఇంటి కల సాకారం తదితర డిమాండ్లపై సిఅండ్ఎండీ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వంతో, యాజమాన్యంతో ఒప్పిఇస్తామని, ఒప్పుకొని పక్షంలో పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భీమనాదుని సుదర్శన్, నాయకులు కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం, పెద్దపెల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, రాజేష్ యాదవ్, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, జి సుదర్శన్ రెడ్డి, సిహెచ్ రామదాసు, ఆంటోని దినేష్, ఎగ్గేటి రాజేశ్వరరావు, మైనింగ్ స్టాఫ్ నాయకుడు నాగేశ్వరరావు, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మర్రి కుమార్, కే ఓదెలు, కలువల శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు పిట్ కమిటీ సేఫ్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కి
# డబ్బులు పోగొట్టుకున్న బాధితురాలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 02, సూర్య మేజర్ న్యూస్.**

వివరాల్లోకి వెళితే.. మొబైల్ ఫోన్లో మనీ యాప్ డౌన్లోడ్ చేసుకుని డబ్బులు పెట్టుబడి పెట్టి,ఇంటి వద్దే ఉంటూ (వర్క్ ఫ్రం హెూం ) ద్వారా అధిక డబ్బులు వస్తాయని అనీ నమ్మించగా, రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన ఒక మహిళా వారి మాటలు నమ్మి డబ్బులను పేటీఎం ద్వారా వారికి పంపించడమైనది, అట్టి డబ్బులు తిరిగి రాకపోయేసరికి తను మోసపోయానని విషయం తెలుసుకొని స్థానిక రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేయగా విచారణ అనంతరం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందనీ పట్టణ ఎస్ఐ రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు సైబర్ నేరగాళ్ల మోసపురితమైన మాటలు నమ్మి, వెబ్ లింక్స్, ఓటిపి, తెలియని ఆప్స్ లలో డబ్బులు పెట్టి పోగొట్టుకోవద్దని సూచించారు.




# గ్రామస్తులకు ఉచిత బీపీ,షుగర్ పరీక్షలు

**భైంసా రూరల్,డిసెంబర్ 02,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం వాలేగాం గ్రామంలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల,గురుకృపా నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా బిపి,షుగర్ పరీక్షలను నిర్వహించారు. అంతేకాకుండా ఔషధ మొక్కల పరిచయము,గ్రామస్తులకు ఉచితంగా ఔషధ మొక్కలను వితరణ చేశారు.షుగర్,బిపి వ్యాధులకు సంబంధించిన యోగ పద్ధతులను గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పోతన్న యాదవ్,కారోబారి భూమన్న,వీఆర్ఏ నాగరాజు,గ్రామ మాజీ సర్పంచ్ శ్యామ్ రావు, గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# నాడు విద్యార్థిని నేడు తోటి ఉపాధ్యాయురాలు

**కడెం,డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్ :**

నూతనంగా వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని మిద్ద చింత పాఠశాలకు గుండ సాయి ప్రియ ఉపాధ్యాయురాలిగా కడెం పాఠశాలకు రావడంతో సోమవారం మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,ఆంగ్ల ఉపాధ్యాయురాలు సుజాత ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తమ గ్రామమైన అంబారిపేట్ గ్రామానికి చెందిన సాయి ప్రియ ఉపాధ్యాయురాలిగా ఎంపిక అవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆంగ్ల ఉపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ గతంలో తన వద్ద 2009 -2010 సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థి నేడు తన తోటి ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించడం చాలా సంతోషకర విషయం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ కడెం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# సోయల కొనుగ్లో కేంద్రం నిలిపివేత

**బోథ్, డిసెంబర్ 2,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యందు గల సోయా కొనుగోలు కేంద్రం 5/12/2024 గురువారం రోజుతో గడువు ముగుస్తున్నది కాబట్టి రైతులు తమాయెక్క పంటను సాకాలములో మార్కెట్ కేంద్రానికి తీసుకొని రాగలరని బోథ్ ప్యాక్స్ సీఈవో గోలి స్వామి ఒక ప్రకటనలో తెలపడం జరిగింది.పై విషయం ను దృష్టిలో ఉంచుకొని రైతు సోదరులు సహకరించాలని కోరారు.

# పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

**నిర్మల్ డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవార "ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు" కార్యక్రమములో భాగంగా నిర్మల్ పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఉదయం పూట పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు,ముళ్ళ పొదలను ట్రాక్టర్ సహాయంతో తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. సాయంత్రం పూట విద్యార్థులకు "ప్రజా పాలన ఆరు గ్యారంటీ స్కీం"ల పై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రథమ బహుమతి రితిక ద్వితీయ బహుమతి శివాని తృతీయ బహుమతి ఇందు గెలుచుకున్నారు.వీరికి బహుమతులను నిర్మల్ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ద పద్మ చేతుల మీదుగా అందచేయడం జరిగింది. సిద్ద పద్మ మాట్లాడుతు ప్రజలు యిటువంటి పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.విధ్యార్థులు వారి తల్లిదండ్రులకు ఈ పథకాల పై అవగాహన కల్పించాలని కోరారు. మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ రాజేంద్ర ప్రసాద్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో చిన్నారుల ప్రతిభ

**నిర్మల్ ప్రతినిధి (బాసర ) డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా శ్రీ బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మల్కు చెందిన చిన్నారులు ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలను పొందారు. ఈ సందర్భంగా చిన్నారులను పలువురు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ఇచ్చి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.



## బాధిత కుటుంబాన్ని
# పరామర్శించిన సతీష్ రెడ్డి

**కడెం,డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని ధర్మాజీ పేట్ గ్రామ పంచాయతీ కుర్రగూడెంలో ఇటీవల మృతి చెందిన నర్సయ్య కుటుంబాన్ని సోమవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సయ్య కుమారుడు గంగాధర్ ని ఓదార్చి, నర్సయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం పరంగా రావల్సిన పథకాలు అందేలా చూస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇందులో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, ధర్మజీ పేట్ గ్రామ అధ్యక్షులు దీస్ లింబన్న, నాయకులు యాదగిరి, తిరుపతి రెడ్డి, సత్యం, శేఖర్, చిన్ను పటేల్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## జిల్లా ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 1 నర్సింగ్ కళాశాల, 1 పారామెడికల్ కళాశాల, 1 ట్రాన్స్ జెండర్స్ క్లినిక్ లను ప్రారంభించిందని జిల్లా



కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా హైదరాబాద్‌లోని బుద్ధపూర్ణిమ రోడ్డు వద్ద రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 108 నూతన అంబులెన్స్ లను జెండా ఊపి ప్రారంభించడంతో పాటు రాష్ట్రంలో 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ కళాశాలలు, 33 జిల్లాలలో జిల్లాకు ఒకటి చొప్పున మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టియన్ జడ్ చంగ్తు, ఇతర ప్రముఖులతో కలిసి పర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా జిల్లాలో 1 నర్సింగ్, 1 పారామెడికల్ కళాశాలలు, 1 ట్రాన్స్ జెండర్స్ క్లినిక్ లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లా వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల, పారా మెడికల్ కళాశాల ద్వారా వివిధ కోర్సులు నిర్వహించడం జరుగుతుందని, ఈ కోర్సుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కోర్సుల ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, విద్యార్థులు కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ప్రజలకు అందించే సేవలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, పారామెడికల్, నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పద్మలత, లత, విద్యార్థులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బాధ్యతలు స్వీకరించిన ఎం. డేవిడ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బదిలీపై వచ్చిన ఎం. డేవిడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులను మండల,జిల్లా అధికారులతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా సంక్షేమం,జిల్లా అభివృద్ధి,విధి నిర్వహణలో తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ పర్యవేక్షకులు,జిల్లా అధికారులు బదిలీపై వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. కాగా ఎం. డేవిడ్ ఇంతకు వంుందు మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా విధులు నిర్వహించారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### - ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముధోల్,02డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవలే ఆయా అనారోగ్యాల కారణాలతో ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులకు ఆర్థిక సాయం కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను



ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారా వు పటేల్ అందజేశారు. సోమవారం బైం సా పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామానికి చెందిన గంగన్న రూ. 30వేలు,చిన్నా న ర్సులకు రూ. 13500 సీఎం రిలీఫ్ ఫం డ్ నుండి మంజూరైన చెక్కులను అం దజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముధోల్ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చే సేందుకు తనవంతుగా కృషి చేస్తా న్నారు. పేదలకు వైద్య ఖర్చులకోసం ఇబ్బందులు పడకుండా ఆర్థిక సహా యం కింద సీఎం సహా య నిధి కింద చెక్కులను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్య క్రమంలో బీజే పీ సీనియర్ నాయకులు తాటివార్ రమేష్, ఎడ్ బిడ్ మాజీ సర్పంచ్ ద త్తు,వడ్డే చిన్న నర్సు,సుంక రాజన్నతో పాటు తదితరులున్నారు.

## సర్వే వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి - డాటా ఎంట్రీ తీరును పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్

**కెరమెరి ,సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల చేపట్టినటువంటి కులగణన సమగ్ర సర్వేలో సేకరించిన వివరాలను ఇలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని జిల్లా



పంచాయతీ అధికారి ఉమర్ ఉస్సేన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో సర్వే విరాలను నమోదు చేస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో పాల్గొన్న ఎన్యూమ రేటర్లు వివరాలను ఎంట్రీ చేయునప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. సర్వే వివరాల నమోదును వేగవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్జుత్ పాషా,తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, విద్యాధికారి ఆడే ప్రకాష్ ,ఆర్ ఐ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూములను సాగు చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం- ఎఫ్ఆర్ఓ మజారొద్దీన్

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**

అటవీ భూములను సాగుచేసే పీడియాట్ నమోదు చేస్తామని ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ అన్నారు. సోమవారం మండలంలోని ధనోర గ్రామస్తులకు అటవీ జంతువుల పరిరక్షణ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. గతంలో గతంలో ఇచ్చిన ఎఫ్ఆర్ఓ పట్టాలు ఉన్నంతవరకు మాత్రమే భూమి సాగు చేసుకోవాలని తెలిపారు. ఎక్కువగా చెట్లు నరికి సాగు చేస్తే పీడీ యాక్టు చట్టం కింద కేసు నమోదు చేయాల్సి వస్తుందని తెలిపారు అలాగే అడవిలో దొరికే ఈ పప్పు ఇతర పండ్ల సేకరణ ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అటవీ సంరక్షణలో గ్రామస్తులు తమకు సహకరించాలని కోరారు. అక్రమ కలప తరలించకుండా ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా అక్రమంగా కలప తరలిస్తే అటవి అధికారులకు తెలియజేయాలన్నారు. అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టకూడదని అది పర్యావరణానికి ముప్పు కలిగిస్తుందని అన్నారు. అటవీ జంతువుల సంరక్షణ వల్ల పర్యావరణ సౌమతుల్యం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం

### -ఆత్మహత్యలను నివారించుకుందాం

**కుబీర్,డిసెంబర్ 02,సూర్య మేజర్ న్యూస్**

నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్



హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు,మాదక ద్రవ్యాలకు ఆసక్తి చూపుతూ తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తున్నారని,సిగరెట్,గంజాయి,గుట్కా,తంబాకు,వైన్, కొకైన్,వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు లోనవుతూ ఆత్మహత్యలకు కారకులవుతున్నారని,తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారని ,కావున మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. చిన్నారులకు చాక్లెట్స్, పాప్కార్న్ వంటి పదార్థాలలో కూడా విషపూరితమైన రసాయనాలు వాడుతున్నారని వాటి వల్ల విద్యార్థుల ఆరోగ్యం చెడిపోతుందని తెలియజేశారు. అనంతరం నవిపేట మండలం ప్రెసిడెంట్ అంగరి దేవేందర్ విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు ఇప్పటి నుండే మత్తు పదార్థాలకు దూరంగా ఉండి,లక్ష్యసాధన దిశలో ప్రయాణించాలని తెలియజేశారు. విద్యార్థులకు"మాదక ద్రవ్యాల నిర్మూలన–ఆత్మహత్యలను అరికడదాం"అనే అంశముపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి జైని(10 వ తరగతి), ద్వితీయ బహుమతి గుల్ నస్రిన్(9వ తరగతి), తృతీయ బహుమతి ఏ.గంగోత్రి(10వ తరగతి) బహుమతులను గెల్చుకోగా,వ్యాసరచన పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కూడా ప్రోత్సాహకంగా కన్సులేషన్ బహుమతులు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి చైర్మెన్ డాక్టర్ సాప పండరి తమ పాఠశాలను ఎన్నుకొని,వారి ఆర్గనైజేషన్ ప్రతినిధులను మా పాఠశాలకు తీసుకువచ్చి విద్యార్థులలో మంచి అవగాహన సదస్సు నిర్వహించినందుకుగాను ఆర్గనైజేషన్ సభ్యులందరికీ పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కన్వీనర్ కటికె నరేష్,నందిపేట్ మండల చైర్మన్ బ్యాగరి సంజీవ్,గ్రామ యువకులు బండారి రజినీకాంత్, కుద్వాన్పూర్ గుండు రవి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**కడెం,డిసెంబర్ 2, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా దాస్తూరాబాద్ మండలంలోని ఎర్రగుంట, మున్యాల్, మున్యాల్ తండా, రేవోజిపేట గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి ఆదిలాబాద్ ఆదేశాల మేరకు మండలంలో ఎక్సైజ్ అధికారులు గుడుంబా స్థావరాలు పై దాడులు నిర్వహించారు . ఈ సందర్భంగా గుడుంబ అమ్ముతున్నా వారిపై నాలుగు కేసులు నమోదు చేసి, ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశామన్నారు. వారి వద్ద నుండి 12 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని, 750 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో నిర్మల్ ఎక్సైజ్ ఎస్సై అభిషేక్ అదిలాబాద్ ఏసి ఎన్ఫోర్స్మెంట్ సీఐ గంగారెడ్డి, సిబ్బంది వెంకటేష్, ఇర్ఫాన్, రవీందర్ ,గౌతమ్ ,నిరోషా, రవళి పాల్గొన్నారు.

